# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 10 మే, 2026 | పేజీలు : 06


## సొంతింటికల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం



వివరాలు మెయిన్‌లో...

## తూకం వేసిన ధాన్యం మిల్లులకు తరలించాలి



### టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలి
### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
### రగుడు ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించి తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా చూడాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. శనివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధి రగుడులో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో రైతుల సౌకర్యార్థం కల్పించిన సౌకర్యాలు, దిగుబడి వివరాలు, హమాలీల గురించి ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు కల్పించడం జరిగిందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి న వెంటనే జాప్యం చేయకుండా తూకం వేయాలని, అందుకు సరిపడా హమాలీలు అందుబాటులో ఉ ండేలా చూసుకోవాలన్నారు. స్థానిక రైతులతో మా ట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తె లుసుకున్నారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా సరిపడా టార్పాలిన్లు అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు ఎంత ధాన్యం సేకరించారు? ఎంత వరకు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పూర్తయింది అనే వివరాలను కొనుగోలు కేంద్రం నిర్వాహకులను కలెక్టర్ అడిగి తె లుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మి ల్లులకు ధాన్యం తరలించేందుకు వాహనాల కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించే అవకాశం ఉందని, జాప్యం చేయకుండా తరలించాలని, మిల్లుల్లో ధా న్యం బస్తాలు త్వరగా అన్ లోడ్ అయ్యేలా పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. తనిఖీ లో జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సహకార శాఖ అధికారి రామకృష్ణ, మెప్మా ఏవో , తహసీల్దార్ జయంత్, తదితరులు ఉన్నారు.

## ఆర్‌ఎఫ్‌సిల్ కాంట్రాక్టు కార్మికులకు పని భద్రత



### స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కలిపించాలి
### కార్మికులకు ఆందోళనకు మద్దతు తెలిపిన ఎఐటియుసి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ఎఐటియుసిరామగుండం నగర సమితి ఆధ్వర్యంలో శనివారం రోజున రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ ఆర్ ఎఫ్ సి ఎల్ ప్రధాన గేటు ముందు గత రెండు రోజులుగా కాంట్రాక్ట్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని నిరసన కార్యక్రమాలు చేస్తున్నా కార్మికులకు ఈరోజుఎఐటియుసి ఆధ్వర్యంలో కలిసి మద్దతు ప్రకటించి సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎఐటియుసి రామగుండం నగర సమితి అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్ర శేఖర్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు సిపిఐ కమాన్ పూర్ మండల కార్యదర్శి కందుకూరి రాజారత్నం లు మాట్లాడుతూ కార్మికులకు పని భద్రత కల్పించాలి వలస కార్మికులను తొలగించి స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. స్థానికంగా ఫ్యాక్టరీ ప్రారంభానికి అనేక ఆందోళనలు చేసి ప్రారంభించుకుంటే నాన్ లోకల్ అధికారులు కాంట్రాక్టర్లు వలస కార్మికులతో ఫ్యాక్టరీని నడిపిస్తామంటే ఖబర్దార్ యజమానుల్లారా చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు.వెంటనే వలస కార్మికులను తొలగించాలి, స్థానిక యువతకి ఉద్యోగ అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.తొలగించిన 7 మంది కార్మికుల ను వెంటనే ఉద్యోగ అవ్వకాశం కలిపించ్చాలి. కార్మికులకు ఆసుపత్రి సదుపాయం, ఇఎస్ఐఇపిఎఫ్, బోనస్,హైట్ అలావెన్స్,డస్ట్ అలావెన్స్ సెఫ్టి పరికరాలు,మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి,పిల్లలు చదువుకోవడానికి ఉచిత విద్య సదుపాయం కలిపించాలి,పని ప్రదేశానికి కార్మికులను తీసుకొని పోవడానికి కన్వినేన్స్ వేకిల్ ఏర్పాటు చేయాలనీ,పని ప్రదేశం కార్మికులకు రక్షణ సదుపాయాలు, మంచి నీటి సదుపాయం కలిపించాలని వారు డిమాండ్ చేసారు. ఆర్ ఎఫ్ సి ల్ లో కాంట్రాక్టు కార్మికులు చేస్తున్నా ఆందోళనకు ఎఐటియుసిఎప్పుడు మద్దూతూ ఉంటుందని కార్మికులకు ఎర్ర జెండా అండగా ఉంటుందని సమస్యలు పరిష్కరించాలంటే పోరాడి సాదించుకోవాలని అబ్దుల్ కరీం, శనిగరపు చంద్ర శేఖర్, కందుకూరి రాజారత్నం, లు కార్మికులకుపిలుపు నీంచారు.ఈ కార్యక్రమం లో ఎఐటియుసి నగర సమితి నాయకులు కలికోట సతీష్ కుమార్, మామిడిపల్లి శ్రీనివాస్ షేక్ మసూద్, గౌరీ శ్రీ, బొగే వందన,పిట్టల అమూల్య,సకటం రమ్యశ్రీ,తదితరులు పాల్గొన్నారు.

## రూ.4.29 కోట్ల నీతి ఆయోగ్ నిధులు

### కలెక్టర్ రిజర్షిషా

**ప్రజాపక్షం/మావల:** ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధి, రైతుల ఆర్థికాభివృద్ధి కోసం నీతి ఆయోగ్ రూ.4.29 కోట్ల నిధులను మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. నీతి ఆయోగ్ విండో2 ఇన్నోవేషన్ కేటగిరి కింద జిల్లా నుండి పంపిన ప్రతిపాదనల్లో రెండు కీలక ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని వెల్లడించారు. నార్నూర్ బ్లాక్‌లోని 20 గ్రామాలకు చెందిన 370 గిరిజన కుటుంబాల లబ్ధికోసం రూ.40 లక్షలతో లక్క సాగు అభివృద్ధి ప్రాజెక్టును చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. దీని ద్వారా గిరిజనులకు శాస్త్రీయ పద్ధతుల్లో శిక్షణ ఇచ్చి అదనపు ఆదాయం కల్పిస్తామన్నారు. అలాగే రూ. 3.89 కోట్లతో వాడీ సాగు, 3అంచెల సమీకృత వ్యవసాయం ద్వారా నార్నూర్ ప్రాంతంలోని 286 మంది సన్నకారు రైతులకు ఉద్యానవన పంటలు, సాగులో ప్రోత్సాహం అందిస్తామని వివరించారు. ఈ నిధులను సక్రమంగా వినియోగించి రైతుల జీవనోపాధిని మెరుగుపరుస్తామని కలెక్టర్ స్పష్టం చేవారు.

## గుట్కాపై చీత ఫోర్స్ మెరుపు దాడి

### 30 లక్షల విలువ చేసే గుట్కా ప్యాకెట్లు స్వాధీనం: సిపి



**ప్రజాపక్షం/నిజామాబాద్అర్బన్ :** ప్రజల ఆరోగ్యానికి హానికరమైన గుట్కా, నిషేధిత పొగాకు ఉత్పత్తులు విక్రయాలు, నిల్వల రవాణాపై పోలీసుశాఖ కఠిన చర్యలు చేపడుతుందని సిపిసాయిచైతన్య అన్నారు. శనివారం సిపిఆదేశాల మేరకు సిసిఎస్ ఎసిపి ఇన్‌చార్జి మస్తాన్అలీ ఆధ్వర్యంలో చీత ఫోర్స్ బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆచన్‌పల్లి గ్రామంలో మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌కెజిఎన్ షాప్ దంప్‌తో పాటు హెచ్ కెజిఎన్ మటన్ షాపులో అక్రమంగా నిల్వ ఉంచిన భారీ మొత్తంలో గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గుట్కా సరుకుల అంచనా విలువ సుమారు రూ.30 లక్షలున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గుట్కా సరుకును తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం బోధన్ పిఎస్ ఎస్‌హెచ్ఓకు అప్పగించినట్లు తెలిపారు.

## ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ

**ప్రజాపక్షం/జన్నారం:**జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించిన కళాజాత కార్యక్రమంలో భాగంగా ఆన్‌లైన్ మోసాలపై జన్నారం ఎస్సై జి. ఉదయ్ కిరణ్ ప్రజలకు అవగాహన కల్పించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్స్, ఒటిపిలు, లింకులు, నకిలీ బ్యాంక్ సందేశాల ద్వారా ప్రజలను మోసం చేస్తున్నారని వివరించారు. ఎవరూ తమ బ్యాంక్ వివరాలు, ఒటిపిలు ఇతరులతో పంచుకోవద్దని ఆయన సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే నకిలీ ఆఫర్లు, లాటరీ సందేశాలను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద కాల్స్ వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్ లైన్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని లేదా పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు. పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## బంద్ విజయవంతం నగర అధ్యక్షుడికి చలువే

**ప్రజాపక్షం/ కరీంనగర్ టౌన్:** బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు వ్యాపర వర్గాలు స్వచ్ఛందంగా పాల్గొని బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారని బిఆర్ఎస్ నగర అధ్యక్షడు చల్ల హరిశంకర్ తెలిపారు. రైతులు , కార్మికులు, వివిధ ట్రేడ్ అసోసియేషన్లు తమ కార్యకలాపాలను నిలిపి వేసి బంద్ బాగస్వ్యాం అయ్యారని పేర్కొన్నారు. బందు విఫలం చేస్తామంటూ ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్, బిజపి నాయకులు ప్రజల నుంచి వచ్చిన స్పందన చూసి బయటకు వచ్చే దైర్యం చేయలేకపోతున్నారని విమర్శించారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ కుమ్మక్కై బిఆర్ఎస్ పార్టీని రాజకీయంగా దెబ్బదీయాలని కుట్రపన్నుతురాని, కానీ ప్రజలు వారి కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. నగరంలో శాంతిభద్రతల పరిక్షణ కోసమే ఈ బంద్ చేపట్టామని , దీన్ని అర్ధం చేసుకున్న ప్రజలు స్వచ్ఛందంగా సహకరించారని తెలిపారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అరెస్ట్ అక్రమం అని ఖండించారు. ఆయనను అరెస్టు చేసి పిటిసికి తరలించడంతో బిఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మను సైతం దహనం చేశారు..

## కార్మికులకు క్షయ నిర్ధారణ పరీక్షలు

**ప్రజాపక్షం/రాయికల్ :** ముందస్తు నిర్ధారణ పరీక్షలతో క్షయ వ్యాధి నివారణ సాధ్యమవుతుంది అని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు.శనివారం రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామంలోనీ ఇటుక బట్టి, కోళ్ళ ఫాంలో పని చేసే కార్మికులకు శనివారం క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలి లేకపోవడం, దగ్గు, బరువు తగ్గడం, రాత్రి జ్వరం తదితర లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలనీ అన్నారు.క్షయ వ్యాధి గ్రస్తులకు ఉచితంగా పరీక్షలు, మందులు అందజేస్తామన్నారు..ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఇల్లెందుల శ్రీనివాస్,హెల్త్ అసిస్టెంట్ కడకుంట్ల భూమయ్య,ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్,ఆశా కార్యకర్తలు,తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన



## బండలింగపూర్ యువకులు

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :**మెట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో బండలింగపూర్ గ్రామానికి చెందిన 30 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా నాయకులు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారత్ రాష్ట్ర సమితిమళ్లీ అధికారంలోకి వస్తుందనే నమ్మకంతో యువత స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్ర

## మానవీయ కోణాన్ని ఆవిష్కరించే పాటలు రావాలి

### తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారులకు మాజీ ఎమ్మెల్యే చాడ



**ప్రజాపక్షం/కరీంనగర్:** సమాజంలో జరుగుతన్న పరిణామాల ను దృష్టిలో పెట్టుకొని మానవీయ కోణంలో ఆలోచించే వి ధంగా పాటలు రావాలని, ప్రజల జీవన స్థితిగతులపై కళాకారు లు పాటలు పాడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మా జీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కళాకారులకు పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే ఉమ్మడి కరీంనగర్ జిల్లా కళాకారుల శిక్షణ శిబిరాన్ని ముఖ్యఅతిధిగా హాజరైనా చాడ వెంకటరెడ్డి ప్రా రంభించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ కళాకారుల గళం, కలం నుండి ప్రజల ఇతీహాసాలు, వారి జీవన శై లీ, కష్ట సుఖాలు కళ్లకు కట్టినట్లు ప్రతిబింబించే విధంగా పా ట లు, రచనలు ఉండాలన్నారు. సందర్భాన్ని బ ట్టి పాటలు పాడాలని, పాలకులు ప్రజా వ్యతిరేక విధానాలు అ వలంబిస్తే వాటిపై ప్రజలను చైతన్యవంతం చేయడానికి పాట తూటాలాగా మారాలని, కళ కల కోసం కాదు ప్రజల కోసమనే నినాదాన్ని నిజం చేయడానికి అన్ని రంగాల కళాకారులు కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కళాకారునిపై వెంకటరెడ్డి అ న్నారు. కళాకారులకు పుట్టినిల్లు లాంటి ఉమ్మడి కరీంనగర్ జి ల్లాలో కళారంగాన్ని ముందుకు తీసుకెళ్లాలని అందుకు ఈ శిక్ష ణ విబిరం ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి పల్లే నర్సింహా, సిపిఐ కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్లా జిల్లాల కార్యదర్శులు పంజాల శ్రీనివాస్, తాండ్ర సదానందం, మంద సుదర్శన్, ఇప్టా జాతీయ కౌన్సిల్ సభ్యుడు కవ్వంపల్లి స్వామి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కన్నం లక్ష్మి నారాయణ, జిల్లా కార్యదర్శి దుడ్డేల సమ్మయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే స్వామి, బోయిని అశోక్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, గూడెం లక్ష్మి , కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాల పేరుతో డ్రామాలా..?

### బిఆర్ఎస్ నాయకుల ధర్నాపై మండిపడ్డ ఎఎంసి చైర్మన్ భీమా సంతోష్

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులను నిండ ముంచి ఇప్పుడు అధికారం కోల్పోయాక రైతుల కోసం ధర్నాలు చేస్తూనట్లు బిఆర్ఎస్ నాయకులు డ్రామాలు ఆడుతున్నారని గొల్లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ ఆరోపించారు.శనివారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ,ఏఎంసీ చైర్మన్ బీమా సంతోష్ మాట్లాడుతూ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ ముందు శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు చేసిన ధర్నా పై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. నాడు ముఖ్య మంత్రి కేసీఆర్ వరి వేస్తే ఊరేనని రైతులను ఇబ్బంది పెట్టారని భీమ సంతోష్ పేర్కొన్నారు. అలాగే వరి ధాన్యం కొనుగోలులో క్వింటాల్‌కు 10 కిలోల తరుగు విధించి రైతులను నష్టపరిచారని గుర్తు చేశారు. మిల్లర్ల వేధింపులపై రైతులు అప్పటి జిల్లా మంత్రి కొప్పుల ఈశ్వర్ దృష్టికి తీసుకెళ్లితే రైతుల వద్దు అమ్మకండి మిమ్మల్ని ఎవరు అమ్మమన్నారు మిల్లర్లతో మీరే మాట్లాడుకోవాలి అని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ కలెక్టర్లకు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తున్నారని అన్నారు. కాబట్టి రైతులు బిఆర్ఎస్ నాయకుల మాటలు విని మోసపోవద్దని వారి స్వార్థ రాజకీయ లబ్ధి కోసం రైతులను వాడుకునే బీఆర్ఎస్ నాయకుల కపట ప్రేమను గమనించాలని రైతులకు సూచించారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### కలెక్టర్‌కు దావ వసంత ఫోన్



**ప్రజాపక్షం/రాయికల్ :** రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించి త్వరగా ధాన్యం కొనుగోలు చేయాలని జగిత్యాల జి ల్లా తొలి జెడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్‌కు ఫోన్ ద్వారా తెలిపారు శనివారం రాయిక ల్ పట్టణం కేంద్రంలో ఉన్న మార్కెట్ యార్డును సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్లో మ క్కలు దాదాపు రెండు నెలలు అవుతున్నా కూడా ఇప్పటివర కు కొనుగోలు చేయలేదని అధికార బలంతో కొందరి నా యకుల ధాన్యాన్ని ఇళ్లలో పోసిన కూడా కాంట చేస్తున్నార ని, సామాన్య రైతులు మార్కెట్లో పోసిన కూడా వాటిని ప ట్టించుకునే నాధుడే లేరని అన్నారు. ఈ సమస్యపై జగిత్యా ల జిల్లా కలెక్టర్ కి ఫోన్ లో మాట్లాడి సమస్య తొందరగా ప రిష్కరించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని లేదంటే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉ ద్యమం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జె డ్పిటిసిగోపి మాధవి రాజి రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ తు రగ సౌజన్య శ్రీధర్ రె డ్డి,బర్కం మల్లేష్,మహిపాల్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు రై తులు తదితరులు పాల్గొన్నారు.అల్లీపూర్ లో వెంకటేశ్వర స్వామి దర్శనం రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యా ణ ం సందర్భంగా నాయకులతో కలిసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ రాజలింగం బి ఆర్ ఎస్ నాయకులు బర్కం మల్లేష్, రత్నాకర్ రావు,అన్నదాన ట్రస్ట్ అధ్యక్షులు మండ రవి, మాజీ సర్పంచ్ గంగారెడ్డి, మాజీ ఎంపిటిసి మోర విజయలక్ష్మి వెంకటేష్, శ్రీను, ఎంబరి రాజారెడ్డి, అత్తినేని సా యి రెడ్డి, ఎంబరి కమలాకర్, నాయిని గంగారెడ్డి, పోతు శ్రీను,ఎంబరిసురేష్,నాయకులు,కార్యకర్తలు ,పాల్గొన్నారు.

## రైతులను రెచ్చగొట్టడమే ఎమ్మెల్యేకు పనిగా మారింది

### టిపిసిసి నాయకుడు జువ్వాడి కృష్ణారావు



**ప్రజాపక్షం/ మల్లాపూర్ :** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేయకుండా జాప్యం జరుగుతుందని రైతులపై కపట ప్రేమ చూపిస్తూ పనిగట్టుకుని స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ప్రభుత్వంపై విషం చిమ్ముతు రైతులను రెచ్చగొట్టడమే ఎమ్మెల్యే సంజయ్ పనిగా పెట్టుకున్నాడని టిపిసిసినాయకుడు జువ్వడి కృష్ణారావు అన్నారు.ఈ మేరకు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గల మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎఎంసి చైర్మన్ అంతడుపుల పుష్పలత నరసయ్య తో కలిసి పరిశీలించారు. గోడౌన్లు ఖాళీ లేక కొద్దిపాటి జాప్యం జరిగితే ఎమ్మెల్యే సంజయ్,బిఆర్ఎస్ నాయకులు భూతద్దంలో పెట్టి చూస్తూ ప్రతి దాన్ని పెద్దదిగా చేస్తూ రైతులను తప్పుదోవ పట్టించే పనిలో నిమగ్నమయ్యారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏనాడు కూడా వేసంగిలో మొక్కజొన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేయలేదని,దమ్ముంటే ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ బహిరంగ సవాల్ కు సిద్ధంగా రావాలన్నారు. పరిశీలించడం రైతుల పట్ల కపట ప్రేమ చూపించడం తప్ప ఎమ్మెల్యేకు మరో పనేలేదన్నట్లుగా వ్యవహరిస్తున్నాడన్నారు.నిజాం షుగర్ ఫ్యాక్టరీ నీ బిఆర్ఎస్ ప్రభుత్వం మూసి వేయకుంటే నేడు మండల వ్యాప్తంగా రైతులకు ఈ పరిస్థితి తలెత్తేది కాదని తప్పంతా మీరు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లడం మానుకోవాలని హితవు పలికారు. రైతుల గురించి ఆలోచించేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రైతుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ పార్టీకి లేదని అన్నారు. రైతులు ఎవరు కూడా అధైర్య పడద్దని ప్రభుత్వంలోని పెద్దల సహకారంతో ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, వెను వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి గోదాములకు తరలించేలా అధికార యంత్రాంగం నిమగ్నమై ఉన్నారని రైతులకు సూచించారు. ఏఎంసి చైర్మన్ పుష్పలత నర్సయ్య, మాజీ ఎంపీపీ నల్ల రాజన్న,కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు గడ్డం లక్పతి రెడ్డి,సర్పంచులు రత్నాపూర్ సర్పంచ్ గోండ రాజేందర్, గోరుమంతల ప్రవీణ్, ఉప సర్పంచ్ గడ్డం సోమారెడ్డి,నాయకులు ఎన్ని గంటి నరేష్ ,షబ్బీర్,రాజేందర్, ఉన్నారు.

## శాంతియుతంగా బక్రీద్ వేడుకలు జరుపుకోవాలి:డిఎస్పి

**ప్రజాపక్షం/ధర్మపురి :** బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని జగిత్యాల డిఎస్పీ పురుషోత్తం రెడ్డి అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం ధర్మపురి పోలీస్ స్టేషన్లో సర్కిల్ స్థాయి శాంతి సమావేశం నిర్వహించారు. ఏ సమావేశంలో ధర్మపురి నియోజకవర్గ సర్కిల్ లోని ధర్మపురి, వెల్గటూర్, బుగ్గారం,గొల్లపల్లి ల నుండి వివిధ మత, కులాలకు చెందిన పెద్దలు,ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పండుగ సందర్భంగా చెక్ పోస్టులను మరింత పటిష్టం చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు షరతులను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.వధశాలలు కూడా అన్ని రకాల అనుమతులు, నిబంధనల ప్రకారమే నిర్వహించాలన్నారు.సోషల్ మీడియాలో మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీఐ రాం నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. బక్రీద్ సందర్భంగా పశువుల రవాణా పరిమిత స్థాయిలో మాత్రమే జరగాలన్నారు.ధర్మపురి పట్టణంలో ఆవుల వధ పూర్తిగా నిషేధించబడినట్లు తెలిపారు. అలాగే గోరక్ష కమిటీ సభ్యులు స్వచ్ఛంద పెట్రోలింగ్ నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు కలిగించరాదని హెచ్చరించారు.నియమ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు జి.మహేష్,ఎం.రవీందర్, ఉదయ్ కుమార్,కృష్ణ సాగర్ రెడ్డి,సతీష్,మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి , జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎస్.దినేష్,కమిషనర్ ఎం.శ్రీనివాసరావు, వెటర్నరీ డాక్టర్ వేణుగోపాల్, వివిధ మత పెద్దలు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్లో ఉచిత కంటి శిబిరం

**ప్రజాపక్షం/పెద్దపల్లి :**రామగుండం కార్పొరేషన్ పరిధి లో 41వ డివిజన్లో ఈరోజు కార్పొరేటర్ మార్కపురి సూర్య ఆధ్వర్యంలో ఉచిత కంటి క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపుకు డాక్టర్ భవ్య కంటి శాస్త్ర చికిత్స నిపుణులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ ప్రజలు సుమారు వందమంది ఈ ఉచిత సేవలను ఉపయోగించుకోవడం జరిగిందనీ 41 డివిజన్లోని ప్రజల కోసం ఉచిత కంటి శిబిరాన్ని సిపిఐ జండా వద్ద నిర్వహించడం జరిగిందని, ఈ క్యాంపు ను వినియోగించుకున్న ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి ఈ క్యాంపు నిర్వహించిన భవ్య కంటి ఆసుపత్రి వారికి డాక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా డివిజన్ ప్రజల కోసం ఇలాంటి క్యాంపులు నిర్వహించబోతున్నామని వాటిని డివిజన్ ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలతోపాటు డాక్టర్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ భక్తుల శోభాయాత్ర

**ప్రజాపక్షం/ వేములవాడ :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో హనుమాన్ భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న ఆనవాయితీ ప్రకారం భక్తులు స్వామివారికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులు వేములవాడ పట్టణ వీధుల గుండా భారీ శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు "జై శ్రీరామ్. జై శ్రీరామ్" అంటూ భక్తి నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. ర్యాలీలో యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు.అలాగే వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనకరపు రాకేష్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొని భక్తులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ పరిసరాలు భక్తి పారవశ్యంతో కళకళలాడాయి. కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## పిచ్చి మొక్కలతో కప్పుకుపోయిన విద్యుత్తు స్తంభం

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:**జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గోదురు రోడ్డు వెళ్లే మార్గంలో రెండవ కాల్వ దాటిన అనంతరం జిల్లా నడిపి అన్న తోట ఎదురుగా ఉన్న తోటల లైన్‌కు సంబంధించిన విద్యుత్ స్తంభం పూర్తిగా పిచ్చి మొక్కలతో కప్పుకు పోయింది. విద్యుత్ పోల్‌కు తీగల్లా అల్లుకుపోయిన చెట్లు, మొక్కలు ఎప్పుడైనా ప్రమాదానికి దారితీసే పరిస్థితి నెలకొంది.వర్షాలు, ఈదురుగాలుల సమయంలో విద్యుత్ తీగలు ఒకదానికి ఒకటి తగిలి షార్ట్‌సర్క్యూట్ జరిగి అగ్నిప్రమాదం లేదా కరెంట్ షాక్ వంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి పిచ్చి మొక్కలను తొలగించి ప్రమాదాన్ని నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

## సమ్మర్ క్యాంప్ శిక్షణ శిబిరంకు దరఖాస్తులు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఈనెల 11 నుండి 25 వరకు సమ్మర్ క్యాంప్ (వేసవి విజ్ఞాన శిబిరం) నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ సుంకరి రవి తెలిపారు .ఇట్టి సమ్మర్ క్యాంపులో 6 నుంచి 9 వ తరగతి చదువుతున్న ప్రభుత్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడానికి అర్హులని అన్నారు .విద్యార్థులకు ఉదయం 8 నుంచి మధ్యా హ్నం 12 గంటల వరకు సమ్మర్ తరగతులు ఉంటాయని తెలిపారు.ఇట్టి శిక్షణ క్యాంపులో 100 మంది విద్యార్థులు పాల్గొనడానికి అవకాశం కలదు.ఈ క్యాంపులో చిత్రలేఖనం అండ్ కథలు చెప్పడం , యోగ సాధన ,ధ్యానం,చెస్ అండ్ ఇండోర్ గేమ్స్ ,సైన్స్ ప్రయోగాలు,గణిత నమూనాల తయారీ,వ్యక్తిత్వం వికాసం,క్విజ్ పోటీలు ,కుట్టుపని అల్లికలు, భారతీయ భాష ఉత్సవ్ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడుతుంది . సమ్మర్ క్యాంపులో పాల్గొని విద్యార్థులకు ప్రతిరోజు స్నాక్స్ అందజేస్తారు .మం డలంలోని 6 నుండి 9వ తరగతి చదివే ప్ర భుత్వ విద్యార్థులు ఎవరైనా ఇట్టి సమ్మర్ క్యాంపులో ప్రవేశం పొందవచ్చు.ప్రవేశం పొందడానికి ఆదర్శ పాఠశాల గొల్లపల్లి లో సంప్రదించాలని పాఠశాల ప్రిన్సిపల్ రవి కోరారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అల్లీపూర్ విద్యార్థులు ఎంపిక

**ప్రజాపక్షం/రాయికల్ :** ఈ నెల 10 వ తేదీన హన్మకొండ లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన జి అండర్ 16 విభాగంలో. శ్రీ హర్షవర్ధన్ లాంగ్జంపులో,బి. రిషి కుమార్, టి.నవదీప్,జావెలిన్ లో, అండర్ 18 విభాగంలో డి .విశ్వేష్ లాంగ్ జంప్ లో ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ కుమార్, పి డీ క్రిష్ణ ప్రసాద్ తెలిపారు.వీరు ఇటీవల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ప్రతిభా కనబరిచి రాష్ట్రోటీలకు ఎంపికయినరూ ఎంపికైన విద్యార్థులను సర్పంచ్ ఎంబారీ గౌతమి వెంకటేష్, గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## మతపరమైన ఆంక్షలను తొలగించాలి

### ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ నతనియేల్




**ప్రజాపక్షం/పెద్దపల్లి :** భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 కింద షెడ్యూల్డ్ కాస్ట్ ఆర్డర్ 1950 క్లాస్ 3లోని మతపరమైన నిబంధనలు పూర్తిగా చట్టవిరుద్ధమైనవని, వీటిని వెంటనే తొలగించి ఎస్సీలకు సంపూర్ణ మత స్వేచ్ఛ కల్పించాలని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ నతనియేల్ డిమాండ్ చేశారు. శనివారం పెద్దపల్లి పట్టణంలోని బేతేలు చర్చిలో దళిత క్రైస్తవులు హక్కుల సాధన కోసం పెద్దపల్లి జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం మారినంత మాత్రాన ఎస్సీ హోదాను రద్దు చేయడం న్యాయసూత్రాలకు పూర్తిగా విరుద్ధమన్నారు. మతం మారినంత మాత్రాన వారిని ఎస్సీ జాబితా నుంచి తొలగించడం ప్రాథమిక హక్కులను కాలరాయడమే కాక రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ఎస్సీలు ఏమతం ఆచరించినా వారికి ఎస్సీ హోదా కోల్పోకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15, 17, 21, 25 ప్రకారం అందరికీ సమాన హక్కులు లభించేలా షెడ్యూల్డ్ కాస్ట్ ఆర్డర్ 1950లోని మతప రమైన ఆంక్షలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 13న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించే దళిత క్రైస్తవ శాంతి ర్యాలీని జిల్లాలోని క్రైస్తవులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు శాంతి ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో యునైటెడ్ పెద్దపెల్లి జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు రెవరెండ్ యు.సుధాకర్, రెవరెండ్ వాసాల డేవిడ్, కీర్తి కుమార్, అంకరి కుమార్, మహిపాల్ రెడ్డి, అశోక్ కుమార్, పల్లె శాంతి రాజు, కె ఆర్ డిక్, ఎం జోసఫ్, అశోక్ కుమార్, ఫోక్ సింగర్ గొంగళ్ళ సునీల్,ఇంజం డేవిడ్,బీ. షెడ్రక్, వి.డ్యానియెల్ మోజెస్ తో పాటు పాస్టర్లు సంఘ పెద్దలు విశ్వాసులు పాల్గొన్నారు.

## రైతులకు ఆధునిక సాగుపై అవగాహన



**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రై తు వారము కార్యక్రమం శనివారం మండలంలోని ఖమ్మంపల్లి రైతు వేదికలో ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భ ంగా వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు రైతుల కు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు.నేల ఆ రోగ్యం ఎరువుల వినియోగం అధికంగా రసాయనిక ఎరువులు వాడటం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ,నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అధికారులు సూచించారు.పంట మార్పిడి ద్వారా భూసారాన్ని ఎలా పెంచుకోవచ్చో వివరించారు.వానకాలం సాగు రాబోయే 2026 వానకాలం సీజన్‌లో సాగు చేయాల్సిన సన్న రకం వరి వంగడాలు, ఇతర పంటల రకాల గురించి రైతులకు దిశానిర్దేశం చే శా రు. కూరగాయలు, పండ్ల తోటల సాగులో మెళకువలను ఉద్యా న శాఖ అధికారులు వివరించారు.ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలను తెలియజేస్తూ, రైతులకు ఆయిల్ పామ్ గెలల చెక్కులను పంపిణీ చేశారు.మండల వ్యవసాయ అధికారి జె. అనూష,ఎఇఒ కె. శ్రీలేఖ ,హెచ్.ఈ.ఓ రాజశేఖర్,ఆయిల్ పామ్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ అజయ్, ఇరిగేషన్ ఎఇ రాజేందర్,విద్యుత్ శాఖ లైన్‌మెన్లు,వివిధ శాఖల అధికారులు, సర్పంచులు,ఉప సర్పంచులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## మూడు లక్షల జనరల్ ఫండ్ తో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

### మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల ఆదివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రజల అవసరాలకు అనుగుణంగా జనరల్ ఫండ్ తో 39 వార్డులలో వివిధ అభివృద్ధి పనులను చేపడుతున్నామని సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి అన్నారు. మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ వార్డ్ పోచమ్మ దేవాలయ అభివృద్ధి పనుల కోసం మూడు లక్షల ఫండ్ తో ప్రహరీ గోడ నిర్మించడం కోసం భూమి పూజ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ప్రతి వార్డుకు మూడు లక్షల రూపాయల చొప్పున దాదాపు ఒక కోటి 17 లక్షల జనరల్ ఫండ్ నిధులను కేటాయించుకోవడం జరిగిందన్నారు. స్థానిక కౌన్సిలర్ దొంత వేణి కళ్యాణి అశోకరావు కోరగా వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్ సభ్యులు దొంతరవేణి కళ్యాణి అశోక్ రావు, ఎలుక వెంకటేశం, బత్తుల రమేష్, మాజీ కౌన్సిలర్ సభ్యులు గుండ్లపల్లి పూర్ణచందర్, రిక్కమల్లె సంపత్, లింగంపల్లి సత్యనారాయణ, అడిచెర్ల సాయి కృష్ణ, పెద్దూరు ఫాక్స్ చైర్మన్ జెల్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## నాచుపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం/కొడిమ్యాల:** కొడిమ్యాల మండలం,నాచుపల్లి గ్రామం లో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 220 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నాగరాజు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ తరువత మంధులు ఇచ్చారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో గ్రామ సర్పంచ్ బొడ్డెల్లి నాగమణి , బొడ్డెల్లి భరత్, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, గూడూరి మహేష్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థికి ఘన సన్మానం

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** ఇటీవలే విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధించిన గొట్టి పడత వైష్ణవినిగౌడ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు.భవిష్యత్తులో చదువుల్లో మరింతగా రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సొసైటీ అధ్యక్షులు ముద్దం శరత్,ఎల్లమ్మ కమిటీ అధ్యక్షుడు బండి లింగస్వామి, సభ్యులు సత్యం గౌడ్ ,సుదర్శన్, రాజా గౌడ్, శ్రీధర్ ,భూమన్న ,నారాయణ ,రాకేష్, వినోద్, జైపాల్, తదితరులున్నారు.

## రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావుకు ఘన సన్మానం

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :**రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్‌గా, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌గా నియామకమైన అనంతరం తొలిసారిగా మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసిన జువ్వాడి నర్సింగరావుకు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి సన్మానించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ జువ్వాడి నర్సింగరావు రాష్ట్ర స్థాయి కీలక బాధ్యతలు చేపట్టడం మెట్‌పల్లి ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో ప్రాంత అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్,మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, నాయకులు కలిసి జువ్వాడి నర్సింగరావును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాసుల ప్రవీణ్, బత్తుల నరేష్, కాజా అజీముద్దీన్, పందిరి రమేష్, అరిగెల రాకేష్,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు,వివిధ పార్టీల నాయకులు పూదారి సుధాకర్ గౌడ్, అరిసె ల మురళి,జావిద్,జక్కం బాబు, రైస్‌ఉద్దీన్,పాల్గొన్నారు.

## హామీని నిలబెట్టుకున్న కౌన్సిలర్ రాజేష్

**ప్రజాపక్షం/ధర్మపురి :** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 13 వార్డు కౌన్సిలర్ చీపిరిశెట్టి రాజేష్ ప్రజలకు మరింత చేరువవుతున్నారు.వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తూ చీపిరిశెట్టి రాజేష్ తన వార్డు పరిధిలో ఏ ఆడబిడ్డ వివాహం జరిగినా మేనమామ కట్నంగా రూ.5016 ఇస్తానని హామీఇచ్చారు.ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ శనివారం తన 13వ వార్డులోని ఇమ్మడి గోమతి రాజేందర్ అలాగే కాశెట్టి గంగలక్ష్మి సంతోష్ ల వివాహం జరగ్గా కౌన్సిలర్ రాజేష్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి రెండు జంటలకు తలా 5016 రూపాయలను మేనమామ కట్నంగాఅందించారు.కౌన్సిలర్‌రాజేష్‌ను పలువురు అభినందించా రు.

## నాచుపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం /కొడిమ్యాల :** కొడిమ్యాల మండలం,నాచుపల్లి గ్రామం లో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 220 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నాగరాజు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ తరువత మంధులు ఇచ్చారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో గ్రామ సర్పంచ్ బొడ్డెల్లి నాగమణి , బొడ్డెల్లి భరత్, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, గూడూరి మహేష్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## కోనరావుపేటలో వడదెబ్బతో ఉపాధి హామీ కూలీ మృతి

**ప్రజాపక్షం/ కోనరావుపేట / వేములవాడ:** కోనరావుపేట మండల కేంద్రంలో విషాదం చోటుచేసుకుంది. తీవ్రమైన ఎండల ప్రభావంతో వడదెబ్బ తగిలి కొలకని భూదవ్వ అనే మహిళ శనివారం మృతి చెందింది. మృతురాలు భూదవ్వ శుక్రవారం ఉపాధి హామీ పనులకు వెళ్లింది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో పని ముగించుకుని ఇంటికి వచ్చేసరికి ఆమె తీవ్ర నీరసానికి గురైంది. అప్పటి నుండి అస్వస్థతతో బాధపడుతున్న భూదవ్వ, శనివారం ఉదయం పరిస్థితి విషమించి తుదిశ్వాస విడిచింది. మండల కేంద్రానికి చెందిన మహిళా కూలీ అకాల మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయిఎండలు ముదురుతున్న వేళ కూలీలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు.

# రైతు కష్టాలు పట్టని కాంగ్రెస్ ప్రభుత్వం

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ధ్వజం



**ప్రజాపక్షం/భీమ్‌గల్:** బాల్కొండ నియోజకవర్గంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న సమస్యలపై మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మోర్తాడ్ మండల కేంద్రంలోని ఐకెపి, సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఆయన నెల రోజులుగా ధాన్యపు రాశుల వద్దే పడిగాపులు కాస్తున్న రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధాన్యపు కుప్పల మధ్య నిలబడి అక్కడి నుంచే జాయింట్ కలెక్టర్‌కు ఫోన్ చేసి కొనుగోలు నిర్లక్ష్యంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో రైతులు 20 రోజుల నుంచి నెల రోజుల వరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దే ఉంచుకుని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ధాన్యం సేకరణలో పూర్తిగా విఫలమైందని, అధికారులు కేవలం మాటలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. రైతుల సమస్యలు వివరించేందుకు జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదని ఎమ్మెల్యే వేముల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ఎమ్మెల్యేగా నాకు ఫోన్ అందుబాటులో లేకపోతే సామాన్య రైతు పరిస్థితి ఏంటి ? అని ప్రశ్నించారు. జెసితో ఫోన్‌లో మాట్లాడుతూ వీడియో కాన్ఫరెన్స్‌లు రోజంతా కాకుండా ఉదయం, సాయంత్రం పెట్టుకోవాలని, మిగతా సమయంలో క్షేత్రస్థాయిలో తిరిగితే రైతుల బాధలు తెలుస్తాయి ? క్షేత్రస్థాయిలోకి రావలి అంటూ తీవ్రంగా నిలదీశారు. ఇప్పటికే అకాల వర్షాలు పడుతున్నాయని మరో 15 రోజుల్లో వర్షాకాలం మొదలయ్యే అవకాశముందన్నారు. ఈ లోపు ధాన్యం ఎ త్తక పోతే రైతులు కోలుకోలేని నష్టాలు చవిచూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మోర్తాడ్ పెద్ద మండలం కావటంతో ధాన్యం నిల్వలు భారీగా ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. గత 10 రోజులుగా ఒక్క గింజ కూడా కదలలేదని, కేవలం మూడు రోజుల నుంచే రెండు మూడు లారీలు వస్తున్నాయని మండిపడ్డారు. వెంటనే అదనపు లారీలు, గన్నీబ్యాగ్‌ల ఏర్పాటు చేసి వెంటనే ధాన్యం సేకరణ పూర్తి చేయాలనిఅధికారులను డిమాండ్ చేశారు. అవసరమైతే ఉపాధిహామీ కూలీలను అదనంగా వినియోగించాలని సూచించారు. రైస్‌మిల్లర్లు తరుగు పేరుతో రైతులను తీవ్రంగా దోచుకుంటున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. గతంలో 41.5 కిలోల వరకు మాత్రమే తీసుకునే వారని, ఇప్పుడు కొన్ని మిల్లులు 44.5 నుంచి 45 కిలోల వరకు అడుగుతున్నాయన్నారు. నిజామాబాద్, బోధన్ ప్రాంతాల్లోని కొన్ని రైస్‌మిల్లుల పేర్లను ప్రస్తావిస్తూ ఈసారి పంట నాణ్యత బాగుంది. అలాంటప్పుడు ఇంత కటింగ్ ఎందుకు ? అని ప్రశ్నించారు. నిబంధనల ప్రకారం తరుగు లేకుండా మిల్లులు ధాన్యం దించుకునేలా చర్యలు తీసుకోవాలని మాట వినని మిల్లులను సీజ్ చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం రైతుల కోసమా ? లేక మిల్లర్ల కోసం పని చేస్తోంది ? అని నిలదీశారు. రైతులకు అన్యాయం కొనసాగితే తాను ఊరుకోబనని, అవసరమైతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న నిర్లక్ష్యాన్ని వెంటనే సరిదిద్దాలని, రైతుల పక్షాన తాను ఎప్పుడూ ముందుంటానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రైతునాయకులు, రైతులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### 220 మంది అంగన్‌వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ

**ప్రజాపక్షం/మెదక్/అల్లాదుర్గం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, మహిళా సాధికారత, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలు, శిశువులు , వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. శనివారం మెదక్ జిల్లా అల్లాదుర్గం, రేగోడ్, టేగోడ్, శంకరంపేట (ఎ) మండలాలకు చెందిన 220 మంది అంగన్‌వాడి టీచర్లకు స్థానిక ఎంపీ సురేష్ షెట్కర్‌తో కలిసి మంత్రి దామోదర రాజనర్సింహ స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతే అంగన్‌వాడి వ్యవస్థను కాపాడుకోవడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడి కేంద్రాల బలోపేతానికి చర్యలు చేపడుతున్నామని, పక్కా భవనాల నిర్మాణంతో పాటు ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం పోషకాహారం, ఆరోగ్య సేవలు, టీకాలు, ప్రీస్కూల్ విద్య వంటి అనేక సేవలను ఉచితంగా అందిస్తోందన్నారు. 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు ఒక పూట సంపూర్ణ భోజనం, 7 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలకు హోమ్ రేషన్ అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య, సంక్షేమ సేవల అమలులో ఎఎన్ఎం లు అంగన్‌వాడి టీచర్లు, సూపర్వైర్లు ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి కొనియాడారు. సుహాసిని రెడ్డి, ఎఎమ్‌సీ చైర్మన్ కొప్పుల లక్ష్మీ శేషారెడ్డి, ఆర్‌డిఓ రమాదేవి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి హేమ భార్గవి, సిడిపీఓ పద్మలత, ఐసిడిఎస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జైతాపూర్‌లో కుళాయిలకు ఆన్ ఆఫ్ వాల్వ్‌లు



**ప్రజాపక్షం/ఎడపల్లి:** ప్రకృతి ప్రసాదించిన వనరులలో నీరు అత్యంత విలువైనది. అటువంటి నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవడమే మనం భావి తరాలకు ఇచ్చే గొప్ప ఆస్తి అని చాటిచెప్పింది. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జైతాపూర్ గ్రామ పంచాయతీ. గ్రామంలో నీటి వృధాను అరికట్టేందుకు సర్పంచ్ నాగుల రాజగౌడ్ నేతృత్వంలోని పాలకవర్గం ఒక వినూత్నమైన, బాధ్యతయుతమైన నిర్ణయాన్ని తీసుకొన్నారు. సాధారణంగా గ్రామాల్లో కుళాయిలకు సరైన కంట్రోల్ సిస్టమ్ లేకపోవడం వల్ల ట్యాంకు నిండిన తరువాత లేదా అవసరం తీరిన తరువాత కూడ నీరు వీధుల పాలవుతుంటుంది. దీనిని గమనించిన గ్రామ పంచాయతీ, గ్రామంలోని ప్రతి ఇంటి కుళాయికి ఆన్ ఆఫ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయించింది. దీనివల్ల ప్రజలు తమ అవసరానికి తగినట్లుగా నీటిని వాడుకుంటూ వృధాను అరికట్టే అవకాశం కలిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ నాగుల రాజగౌడ్ మాట్లాడుతూ.. నీరు ప్రాణాధారం. దానిని వృధా చేయడం అంటే మన భవిష్యత్తును మనం పాడు చేసుకోవడమే అని జైతాపూర్ గ్రామం నీటి పొదుపులో జిల్లాలోనే ఆదర్శంగా నిలవాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామ పంచాయతీ పాలకవర్గం, సిబ్బంది ముఖ్యంగా ప్రతి ఇంటి యజమానికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియచేస్తున్నానని సర్పంచ్ రాజగౌడ్ పేర్కొన్నారు. నీటిని కాపాడుదాం.. భవిష్యత్తు తరాలకు అందిద్దాం అంటూ సర్పంచ్, పాలకవర్గం ఇచ్చిన పిలుపుకు గ్రామస్తుల నుంచి స్పందన లభిస్తుంది. ఈ కార్యక్రమంలో పాలకవర్గం, జిపి సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి ఏర్గట్ల మండల కాంగ్రెస్ నాయకుల చేరిక

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** బాల్కొండ నియోజకవర్గంలోని ఏర్గట్ల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సున్నపు అంజయ్య, జిట్టవోయిన రాజు, నాయుడు పోశెట్టిలు శనివారం వేల్పూర్‌లోని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటానికి ప్రజలకు అనేక హామీలిచ్చిందని అయితే అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్నా వాటిని సక్రమంగా అమలు చేయటంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకపోవటం రైతుబంధు, బోనస్ వంటి హామీలను అమలు చేయటంలో నిర్లక్ష్యం వహించటం, పంట కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక నెలకొందని, తెలంగాణకు కేసీఆర్ పరిపాలననే శ్రీరామరక్షా అని, కేసీఆర్‌ని తిరిగి అధికారంలోకి తీసుకరావటం కోసమే తిరిగి బీఆర్ఎస్‌లో చేరుతున్నామని తెలిపారు. మండల అధ్యక్షులు రాజాపూర్ణనందం, ఏర్గట్ల సర్పంచ్ ఉపేందర్, మాజీ జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ మధు, పార్టీ అధ్యక్షులు దేవునినర్సయ్య, సొసైటీ చైర్మన్ బర్మ నర్సయ్య, ప్రభాకర్, కుశ లింబాద్రి పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ విద్యా ప్రణాళిక వారోత్సవాలు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ముత్తారం ఆధ్వర్యంలో మే 11, 2026 నుండి మే 17, 2026 వరకు ఇంటర్మీడియట్ విద్యా ప్రణాళిక వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. 11 తేది నుండి 17 వరకు వేదిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం ముత్తారం విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే ఈ విద్యా ప్రణాళికను విజయవంతం చేయాలని కోరారు.

## బాల్యస్నేహితురాలికి ఆర్థిక చేయూత



**ప్రజాపక్షం/ నిజామాబాద్ రూరల్:** సిరికొండ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ 200304 పదవ తరగతికి చెందిన విద్యార్థులు తమ తోటి బాల్యమిత్రుఆలు ఫౌజియా సుల్తానాకు తమ వంతు బాధ్యతగా రూ.42 వేల నగదును అందజేసి మాట్లాడారు. మిత్రురాలి తల్లి ఇటీవలే గుండెపోటుతో మరణించిందని, ఆమె సోదరికి కూడా ఇటీవలే గుండె జబ్బు ఆపరేషన్ కావటంతో వారి కుటుంబంలోని ఆర్థిక ఇబ్బందిని అర్థం చేసుకున్న తోటి బాల్యమిత్రులందరూ కలిసి తమ వంతు బాధ్యతగా ఆమె కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందజేశామన్నారు. అనంతరం ఆమెను ఓదారుస్తూ పరామర్శించారు. కార్యక్రమంలో స్నేహితులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటిఐ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం

**ప్రజాపక్షం/ నిజామాబాద్ :** జిల్లాలో బోధన్ ప్రభుత్వ ఐటిఐ (మైనార్టీ) 202627 కు ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైందని ప్రిన్సిపాల్ శాంతరాం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఐటిఐలో వివిధ ట్రేడ్లలో నాణ్యమైన సాంకేతిక విద్యనందిస్తున్నామన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తుకు ఉపయుక్తమైన ఉద్యోగావకాశాలు పొందేందుకు ఐటిఐ విద్య ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రభుత్వ ఐటిఐలో శిక్షణ పొందిన వారికి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని మరిన్ని వివరాల కోసం ప్రభుత్వ ఐటిఐ బోధన్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## శిశు విక్రయాలు జరిపితే ఊరుకునేది లేదు

### సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**ప్రజాపక్షం/మెదక్ :** నవ మాసాలు మోసి బిడ్డకు జన్మనిచ్చిన తల్లులకు విషాదం నింపే విధంగా ఆసుపత్రి సిబ్బంది వ్యవహరిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని శనివారం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఒక ప్రకటనలో ఆగ్రహ వ్యక్తం చేశారు. మెదక్ పట్టణంలో ఓ మహిళ ఆడబిడ్డకు జన్మనివ్వగా చనిపోయింది అంటూ ప్రైవేట్ ఆస్పత్రికి సిబ్బంది ఆడ శిశువును ఇతరులకు అమ్ముకున్న ఘటనపై ఎమ్మెల్యే రోహిత్ తీవ్రంగా ఖండించారు. ఇప్పటికే బాధ్యుల పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ఘటనలు జరిగితే ఏ పార్టీ వారైన ఎంతటి అధికారులు తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మానవత్వం మంటగలిగే విధంగా వ్యవహరించిన ఆసుపత్రికి సిబ్బంది ప్రవర్తించిన తీరు నాకెంతో బాధ కలిగించిందన్నారు.ఆ కన్నతల్లి సంతోషం లేకుండా కన్నీళ్లు మిగిల్చిన వారిని వదిలి పెట్టకుండా కటినంగా శిక్షించాలని ఆయన అధికారులకు ఆదేశించారు.

## వధువరులను ఆశీర్వదించిన రాజకీయ ప్రముఖులు



**ప్రజాపక్షం/ఆదిలాబాద్ రూరల్:** జిల్లా కేంద్రంలోని డబ్ల్యూ కన్వెన్షన్‌లో శనివారం నిర్వహించిన అడపా రమాదేవితిరుపతి కుమారుడు ఓం ప్రకాష్ వివాహ వేడుకకు పలువురు రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రులు పడాల భూమన్న, జోగు రామన్న వేడుకకు వచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ఫౌండర్ భూమన్న యాదవ్, బిఆర్ఎస్ నాయకులు విజయ్, చంద్రయ్య పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ప్రజాపక్షం/ఉట్నూర్:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తెలిపారు. మండలంలోని కేబీ కాంప్లెక్స్‌లో నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. స్పోర్ట్స్ కోటా ద్వారా ఉద్యోగాలు సాధించి చాలామంది ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం యువతను, విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తుందని, క్రీడాకారులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తుందని పేర్కొన్నారు. క్రీడాకారులను తీర్చిదిద్దడంలో కోచ్‌ల పాత్ర కీలకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ డీఈవో, క్రీడా శాఖ అధికారి పార్థసారధి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బిజెపి అధికారం ఖాయం

ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ప్రజాపక్షం/మావల:** రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ గోడం నగేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు విశ్రాంత ఉద్యోగులు బీజేపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పతకాలకు ఆకర్షితులై వివిధ వర్గాల ప్రజలు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. నాయకులు బ్రహ్మనంద్, ఘటిక క్రాంతి, రాకేష్, జోగు రవి, తాటిపల్లి రాజు, ఆత్రం సాయి, సతీస్ యాదవ్ పాల్గొన్నారు.



# విఓఎల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ప్రజాపక్షం/ఉట్నూర్:** ఐకెపి విఓఏల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తెలిపారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐకెపి విఓఏజేఏసీ జిల్లా అధ్యక్షుడు ఎండి తాజోద్దీన్ ఖాన్ ఆధ్వర్యంలో విఓఏలు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. వారి డిమాండ్లను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత శాఖ మంత్రి, కమిసనర్‌తో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సెర్ప్ ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలపరుస్తోందని, ఆయా విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల డిమాండ్లను తీర్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విఓఏ జేఏసీ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యానికి కప్ప లేదు.. మైదానానికి మూడు కప్పలు




**ప్రజాపక్షం/ఆదిలాబాద్ అర్బన్:** అకాల వర్ష సూచన రాగానే కోట్ల రూపాయల విలువైన క్రికెట్ మైదానాన్ని భారీ కవర్లతో కప్పి ఆటను కాపాడుతున్న యంత్రాంగం, అన్నం పెట్టే రైతు పండించిన ధాన్యాన్ని మాత్రం గాలికొదిలేసింది. నెలల తరబడి కష్టపడి పండించిన పంట వర్షానికి తడిసి, కళ్లముందే నీటిలో నానిపోతుంటే రైతు గుండె చెరువుతోంది. ఆటకు ఉన్న ప్రాధాన్యత రైతుకు ఎందుకు లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్రికెట్ మ్యాచ్ ఆగిపోతే అభిమానులు నిరాశ చెందుతారు. కానీ రైతు పంట నష్టపోతే ఒక కుటుంబం చితికిపోవడమే కాక దేశానికే నష్టం వాటిల్లుతుంది. స్టేడియంలో పిచ్‌ను కాపాడేందుకు ప్రత్యేక కవర్లు సిద్ధంగా ఉంచుతున్న ప్రభుత్వం, మార్కెట్ యార్డుల్లో ధాన్యం నిల్వకు సరిపడా గోదాములు, కనీసం తాత్కాలిక షెడ్లు కూడా ఏర్పాటు చేయకపోవడం విచారకరం. ప్రభుత్వాలు క్రీడల నిర్వహణకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయని, అదే శ్రద్ధరైతు పంటను కాపాడటంపై చూపిస్తే తమ కన్నీళ్లు ఆగుతాయని రైతులు వాపోతున్నారు. రైతు అడిగేది దానం కాదని, కేవలం తన కష్టానికి రక్షణ మాత్రమేనని స్పష్టం చేస్తున్నారు. ప్రతి మార్కెట్ యార్డులో ధాన్యం రక్షణ కోసం కవర్లు, గోదాములు, నిల్వ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. "మైదానానికి ఉన్న కప్పు.. మా ధాన్యానికి ఎందుకు లేదు?" అని నిలదీస్తున్న రైతు ప్రశ్నకు పాలకులు ఎప్పుడు సమాదానం చెబుతారో వేచి చూడాలి.

# రౌడీషీటర్లు చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు

శ్రీరాంపూర్ సిఐ ఆకుల అశోక్



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్:** శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీట్ హిస్టరీ ఉన్న వ్యక్తులకు సిఐ ఆకుల అశోక్ శనివారం ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి యూరిన్ నార్కోటిక్ కిట్ ద్వారా మత్తు పదార్థాల వినియోగంపై పరీక్షలు చేయించడంతో పాటు వైద్యుల ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాత కేసులు, అనుమానాస్పద చరిత్ర ఉన్న వ్యక్తులు ఇకపై ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. రాత్రివేళల్లో గొడవలు, అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వినియోగంపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారిపై కేసులు నమోదు చేసి డీఅడిక్షన్ సెంటర్‌కు తరలిస్తామని, తిరిగి నేరాలకు పాల్పడితే రిమాండ్‌కు పంపిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మేకల సంతోష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫాస్ట్ ట్రాక్ చెక్‌పోస్టులు ఎత్తివేయాలి

బిజెపి మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు

**ప్రజాపక్షం / జన్నారం:** అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫాస్ట్ ట్రాక్ చెక్‌పోస్టులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ శనివారం జన్నారం మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో తపాలాపూర్ చెక్‌పోస్ట్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ నిరసనలో బిజెపి మండల అధ్యక్షుడు జీ. మధుసూదన్ రావు మాట్లాడుతూ ఫాస్ట్ ట్రాక్ పేరుతో అటవీశాఖ అధికారులు వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. జన్నారం మండలంలోని ఇంధనపల్లి, తపాలాపూర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల రమేష్ గౌడ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అజ్మీరా బద్రీనాయక్, పోనకల్ ఉపసర్పంచ్ అప్పల జలపతి, పార్టీ సీనియర్ నాయకులు కొంత శంకరయ్య, సామల లక్ష్మీ రాజం పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్ చప్పిడి రవీందర్

**ప్రజాపక్షం / పెంచికల్‌పేట్:** పెంచికల్‌పేట్ మండలంలోని ఎల్లూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని శనివారం గ్రామ సర్పంచ్ చప్పిడి రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దళారులకు పంటను అమ్ముకొని మోసపోవద్దని, రైతులకు సరైన ధర లభించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని కోరారు. ఏఈఓ వంశీ, మాజీ సర్పంచ్ కుకిడే రాజేశ్వర్, సీఏ తులసిరామ్, ఐకెపి సంఘ సభ్యులు, పాల్గొన్నారు.



## ప్రధానికి ఎఐవైఎఫ్ బహిరంగ లేఖ

జిల్లా ప్రధాన కార్యదర్శి మెస్రం బాస్కర్



ప్రజాపక్షం/ఆదిలాబాద్ రూరల్: దేశ ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సంఘ కార్యాలయం ముందు ప్రధానికి రాసిన బహిరంగ లేఖను విడుదల చేశారు.ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెస్రం భాస్కర్ మాట్లాడుతూ ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. విభజన చట్టంలో పేర్కొన్న బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన విశ్వవిద్యాలయం వంటి హామీలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. రైల్వేలో పోస్టుల తగ్గింపు నిర్ణయాన్ని ఖండించారు. యువత వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నరేందర్, రమేష్, అశోక్ పాల్గొన్నారు.

## నేడు మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా మహాసభ



**ప్రజాపక్షం/ఆదిలాబాద్ రూరల్:** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని భుక్తాపూర్‌లోని సిపిఐ కార్యాలయంలో ఆదివారం మధ్యాహ్న భోజన పథకం (ఎండిఎం) వర్కర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుంటాల రాములు తెలిపారు. ఈ మహాసభకు రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నళిని రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలపై 10 ప్రధాన తీర్మానాలు చేయనున్నట్లు వెల్లడించారు. జూన్ నుండి విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలంటే కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, నిత్యవసర సరుకులను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. యూనిఫాం, ఈఎస్ఐ, ప్రమాద భీమా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలోని అన్ని మండలాల కమిటీ సభ్యులు, కార్మికులు ఉదయం 9.30 గంటలకు పార్టీ కార్యాలయానికి చేరుకుని మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డికి ఘన సన్మానం

**ప్రజాపక్షం/ఆదిలాబాద్ రూరల్:** ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డిని భారతీయ బౌద్ధ మహాసభ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నజాడే ప్రజ్ఞా కుమార్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం శ్రీకాంత్ రెడ్డి కృషి చేస్తూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు. రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా మార్కెట్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, ఈ దిశగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి సమస్యలను తీసుకువెళ్లాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే కార్యకర్తలను గుర్తించి పదవులు కేటాయించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విఠల్ బుక్టే, ప్రధాన కార్యదర్శి దయానంద్ పోటఫోడే, కేంద్రియ శిక్షక్ కాంత్రావు వాగ్మారె, పరమేశ్వర్, దయానంద్ కంబ్లె, బాబు గజభారే, సందీప్ భలేరావు, శివాజీ గైక్వాడ్ తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలు ఉల్లంఘిస్తే ప్రైవేటు పాఠశాలల అనుమతులు రద్దు

బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్



**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** జిల్లాలో విద్యా వ్యసత్థను వ్యాపారీకరణ చేస్తూ , కనీస ప్రమాణాలు పాటించని ప్రైవేటు పాఠశాలల తీరుపై బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాలో కొత్తగా ఎటువంటి ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు మంజూరు చేయవద్దని ఆయన జిల్లా విశబ్యూఖ అధికారులను గట్టిగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికే నడుస్తున్న అనేక ప్రైవేటు పాఠవాలల్లో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కరువయ్యాయని ఆరోపించారు. ఆట స్థలాలు, నాణ్యమైన గదులు, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు లేకుండానే విద్యా సంస్థలు కొనసాగుతున్నాయని, అటువంటి వాటిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి వాటి గుర్తింపును రద్దు చేయాలని కోరారు.

## ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పర్వదిన వేడుకలు

పీస్ సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పి శ్రీనివాస్

**ప్రజా పక్షం/ వేములవాడ టౌన్ :** ముస్లింల పర్వదినమైన బక్రీద్ పండగ పర్వదినాన్ని ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించుకోవాలని వేములవాడ డిఎస్పి శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ గ్రాండ్ మినీ కళ్యాణమండపంలో పట్టణంలోని ముస్లిం సోదరులతో పీస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాస్ మాట్లాడుతూ త్యాగాలకు ప్రతీక శాంతి సహనానికి చిహ్నమైన బక్రీద్ పర్వదిన వేడుకలను వేములవాడ పట్టణంలో ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. హిందూ ముస్లిం భాయి భాయి సోదర భావంతో వేడుకలు నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. బైపాస్ రోడ్డులో గల ఈద్గా వద్ద బక్రీద్ సందర్భంగా బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. వేడుకల సందర్భంగా అనుమానితులు తారసపడినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమావేశంలో పట్టణ సీఐ వీరప్రసాద్, ఎస్ఐలు ఎల్లయ్య గౌడ్, శ్రీనివాస్, ప్రేమానంద్, ముస్లిం మత పెద్దలు, వివిధ మసీదుల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షుడు అక్రం పాషా లతోపాటు కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో ముస్లిం యువకులు పాల్గొన్నారు.



# బాల్య వివాహం అడ్డుకున్న అధికారులు

**ప్రజాపక్షం / వాంకిడిః** వాంకిడి మండలంలోని గోయగాం గ్రామంలో శనివారం జరగాల్సిన ఒక బాల్య వివాహాన్ని అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి అడ్డుకున్నారు. గ్రామంలో ఒక బాలికకు వివాహం జరుపుతున్నట్లు 1098 చైల్డ్ హెల్ప్ లైన్‌కు సమాచారం అందడంతో బాల రక్ష భవన్ సిబ్బంది, పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని వివాహాన్ని నిలిపివేశారు. ఏసి డిపిఓ ఉమా ఫాతిమా ఆధ్వర్యంలో, డిసిపిఓ ఆదేశాల మేరకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టి బాలికను సురక్షితంగా సఖి కేంద్రానికి తరలించారు. ఈ సందర్భంగా డిసిపిఓ మహేష్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టవిరుద్ధమని, ఇటువంటి ఘటనలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై



తీవ్ర ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1098 నంబర్‌కు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ దుర్గం పితంబర్, కేస్ వర్కర్లు వెంకటేశ్వర్లు, సుకన్య, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## 15న ఉపాధి హామీ కూలీల దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యిరేక విధానాలను నిరసిస్తూ మే 15వ తేదీన చేపట్టనున్న ఉపాధి హామీ కూలీల దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునిచ్చింది. నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్, అధ్యక్షులు డాకూర్ తిరుపతి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీన ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా అమలు చేయాలని, కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం తీసుకువచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీని రోజుకు రూ. 800 లకు పెంచాలని, సంవత్సరానికి 200 పని దినాలు కల్పించాలని కోరారు. అలాగ, పనులు జరగుతున్న ప్రాంతాల్లో



మంచినీరు. టెంటు సౌకర్యం కల్పించడంతో పాటు కూలీలలకు రూ. 10 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికల సమయంలో చ్చిన హామీలను నెరవేర్చాలని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. భూమి లేని ఉపాది హామీ కూలీలకు ఏటా రూ. 120000 చెల్లించాలని మహిళలకు నెలలకు రూ. 2500 ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు బర్కుంట గంగారాం, నాయకులు పొనగంటి నరేష్ కుమార్, చింతకుంట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజస్థాన్ చరిత్రలో చిరస్థాయిగా మహారాణా ప్రతాప్ సింగ్

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** మహారాణా ప్రతాప్ స్వాతంత్ర్యం , పరాక్రమానికి ప్రతీకగా భారతదేశ చరిత్రలో, ముఖ్యంగా రాజస్థాన్ చరిత్రలో చిరస్థాయిగా నిలచిపోయారు. నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మెన్ అప్పాల గణేష్ చక్రవర్తి అన్నారు. నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ ండ్ వద్ద నిర్వహించిన శ్రీ మహారాణా ప్రతాప్ సింగ్ జయంతి వేడుల్లో ఆయన పాల్గొన్నారు. శ్రీ మహా రాణా ప్రతాప్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహారాణ ప్రతాప్ తన చివరి శ్వాస వరకు నిరంతరం, ధైర్యంగా పోరాడి, శక్తి వంతమైన మొఘలులుకు లొగింపోవడానికి పదేపదే నిరాకరించిన వీరుడన్నారు. ఆయన రాజపుత్రుల శౌర్యానికి , పట్టుదలకు ప్రతీకగా నిలిచారు, ఆయన చూపిన ధైర్యసాహసా



లకు, చేసిన త్యాగాలకు గాను రాజస్థాన్‌లో ఒక వీరుడిగా కూడా గౌరవించబడ్డ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమలో కౌన్సిలర్లు కత్తి నరేందర్ నాందేడపు చిన్ను గోపు గోపి తదితరులు పాల్గొన్నారు.

## కాల్వ లక్ష్మీనర్సింహాస్వామిని దర్శించుకున్న సోమ భీం రెడ్డి

**ప్రజాపక్షం / దిలావర్‌పూర్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కాల్వ లక్ష్మీ నిర్సంహాస్వామి వారిని శనివారం నిర్మల్ మార్కెట్ మిటీ చైర్మెన్ సోమ భీంరెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయన స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మెన్ అంగూర్ మహేందర్ శాలువాతో ఘనంగా సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. చైర్మెన్ భీంరెడ్డితోపాటు సీనియర్ నాయకులు, సురుషస్త్ర, మాజీ డైరెక్టర్ దమ్మ మహేష్ , ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ముక్త భారత్ బిజెపి లక్ష్యం

సీనియర్ నాయకులు రావుల రాంనాథ్

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సీనియర్ నాయకులు రావుల రాంనాథ్ అన్నారు. ఈ భారీ బహిరంగ సభకు ప్రధాని నరేంద్రమోడి విచ్చేస్తు సందర్భంగా నిర్మల్ జిల్లా నుండి బీజేపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ప్రధాని మోదీ సమరశంఖం పూరిస్తారని, తెలంగాణలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సైతం శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణకు మోదీ వస్తున్నాడు, భరోసా ఇస్తున్నాడు అనే నినాదంతో చేపడుతున్న ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా మండల బీజేపి, పట్టణ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిర్పూర్ టీలో భారీ గాలివాన

వ్యాపారులు, రైతుల ఆందోళన



**ప్రజాపక్షం / సిర్పూర్-టిః** సిర్పూర్‌టి మండలంలో శనివారం వాతావరణం ఒక్కసారిగా మారిపోయి భారీ గాలివాన కురిసింది. మధ్యాహ్నం వరకు ఎండగా ఉన్నా అకస్మాత్తుగా కారుమబ్బులు కమ్ముకొని బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షం పడటంతో ప్రజలు అప్రమత్తమయ్యారు. రహదారులపై వర్షపు నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. శనివారం కావడంతో వారసంతకు వచ్చిన వ్యాపారులు, కొనుగోలుదారులు ఈ అకాల వర్షంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గాలివాన ధాటికి దుకాణాల టెంట్లు ఎగిరిపోవడంతో సరుకులు తడిసిపోయి వ్యాపారులు నష్టపోయారు. మరోవైపు పంట పనులు సాగుతున్న సమయంలో ఈ వాతావరణ మార్పులతో నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వారసంత వ్యాపారులు, రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రామయజ్ఞం



**ప్రజాపక్షం / జన్నారంః** జన్నారం గ్రామంలో శ్రీ భక్తాంజనేయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రామయజ్ఞం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామపంచాయతీ పరిధిలోని ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, రామ నామ స్మరణతో ఆలయ పరిసరాలు భక్తిపారవశ్యంలో మునిగిపోయాయి. ఈ యజ్ఞంలో సుమారు 70 మందికి పైగా దీక్షాపరులు పాల్గొని శాస్త్రోక్తంగా ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై శ్రీరాముని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ యువకులు, మహిళల సహకారంతో కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దీక్షా స్వాములు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఎద్దు మృత్తి

**ప్రజాపక్షం లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాండ్లి గ్రామంలోని రాయపూర్ కాండ్లిం గ్రామంలోని సర్ప సురేష్ అనే రైతు యొక్క ఎద్దు ప్రమాదవాశాత్తు విద్యుత్ తీగలు తగిలి అక్కడిక్కడే చనిపోవడం జరిగింది. రైతు ఒక లక్ష రూపాయల విలువ గల ఎద్దు మరణించడంతో మనో



వేదనకు గురయ్యాడు. పలువువురు రైతులు ధైర్యం ఇచ్చిన అనంతరం , అధికారులు నాయకులు స్పందించి రైతు సురేష్‌కు న్యాయం జరగేలా, నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## సమ్మర్ క్యాంపుకు విద్యార్థులను పంపండి

**ప్రజాపక్షం / దిలావర్‌పూర్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో సోమవారం నుండి 25వ తేదీ వరకు సమ్మర్ క్యాంప్ (వేసవి శిభిరం) నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి సదానందం తెలిపారు. ఈ యొక్క శిభిరానికి 6వ తరగతి నుండి 9వ తరగతి చుదువుతున్న ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాలొనవచ్చు అని ఈ క్యాపులో ఇండోర్ గేమ్స్, డాన్స్, పాటలు, బేసిక్ స్కిల్క్స్, క్విజ్ పోటీలు, డ్రాయింగ్, మొదలగునవి నేర్పించడం జరుగుతుందని కావున తల్లిదండ్రులు ఈ యొక్క సమ్మర్ క్యాంపుకు పిల్లలను పంపాలని అన్నారు.